మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల్ / నారాయణపేట

# రైతులు వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి సారించాలి

- ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రధాన మంత్రి ధన్‌ధాన్య కృషి యోజన ప్రారంభం
- ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధానమంత్రి
- రైతాంగానికి ఈ పథకం ఎంతో ప్రయోజనకరం: నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా వెనుకబడిన 100 జిల్లాల్లోని రైతులకు వ్యవసాయానికి చేయూతనందించడానికి కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రయోజత్మకంగా మొదటి విడతలోనే నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజనఖిను అమలు చేయాలనే నిర్ణయంతో నాగర్‌కర్నూల్ జిల్లా రైతాంగానికి ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం దేశ రాజధాని ఢిల్లీ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన ప్రధాన మంత్రి ధన్‌ధాన్య కృషి యువజన పథక కార్యక్రమాన్ని నాగర్ కర్నూలు జిల్లా పాలెంవ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మావిళ్ళ విష్ణు వర్ధన్‌రెడ్డి ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లావ్యవసాయ రంగానికి ఎంతో ప్రయోజనకరంగా ఉండేలా 11 శాఖల్లో అమల్లో ఉన్న 36 పథకాలను సమ్మిళితం చేసి ఈ పథకం అమలు కానుందని కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన అనేక ప్రయోజనాలను అందిస్తుందని, పంట దిగుబడిని పెంచడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు మెరుగైన నీటిపారుదల పద్ధతులను ఈ పథకం ప్రోత్సహిస్తుందన్నారు. ఇది మార్కెట్ యాక్సెస్‌ను పెంచడం ద్వారా మరియు వైవిధ్యభరితమైన పంటల నమూనాలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు మెరుగైన ధరలు సాక్షాత్కారానికి మద్దతు ఇస్తుందని తెలిపారు. వాతావరణ మార్పు ప్రభావాలను తగ్గించ డానికి మరియు పంట నష్టాలను తగ్గించడానికి స్థిరమైన వ్యవ సాయ పద్ధతులు ప్రవేశపెట్టబడతాయన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నీటి లభ్యతతో సంవత్స రానికి మూడు పంటలు పండించే అవకాశం పుష్కలంగా ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఖచ్చితమైన వ్యవసాయ సాధనాలను స్వీకరించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. త్వరగా పాడైపోయే వస్తువుల వృధాను తగ్గించడానికి గ్రామ స్థాయిలో నిల్వ, నీటిపారుదల మరియు సరఫరా గొలుసు లాజిస్టిక్‌లను బలోపేతం చేస్తాయన్నారు. చిన్న మరియు సన్నకారు రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుతున్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల వైపు రైతులు దృష్టి సారించాలన్నారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన పాడి పశువులు, గొర్రె, మేకలు, కోళ్లపెంపకం చేపడితే మరింత లాభాలు పొందవచ్చన్నారు. ఉమ్మడి జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మావిళ్ళ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం కోసం రైతుల ఆదాయం రెండు రెట్లు చేయడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన పీఎం ధన ధాన్య కృషి యోజనప్రారంభం కానుందని ఆయన తెలిపారు. అంతకు ముందు ప్రధాని నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, వ్యవసాయం, రైతులకు దేశాభివృద్ధిలో ప్రధాన పాత్ర ఉందని, పాల ఉత్పత్తిలో ప్రపంచంలో మనం ప్రథమ స్థానంలో ఉన్నామని చెప్పారు. మా ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రైతుల ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామని వెల్లడించారు. వ్యవసాయ రంగంలో నేడు2పథకాలుప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఏ పథకం ప్రారంభించినా పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామన్నారు. అంతకుముందు వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలెం వ్యవసాయ కృషి విజ్ఞానకేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా శాఖ పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, జిల్లా విజయ డైరీ డిడి, వివిధ శాఖల అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతు సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


హాజరైన అధికారులు, శాస్త్రవేత్తలు

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వనపర్తి నగర శాఖ

**వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం వనపర్తినగర పురవీధుల గుండా దాదాపు 500 మంది గణవేశ్‌తో 340 మంది సాధారణ వేష స్వయం సేవక్‌లు పథ సంచలన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వనపర్తి పట్టణంలోని బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ పథ సంచలన్ గాంధీనగర్ ,పాత బజార్, గాంధీ చౌక్‌ల గుండా పాలిటెక్నిక్ ముందుకు చేరుకోగా, రెండు జట్లుగా వెళ్లిన ఈ స్వయం సేవకుల బృందం ఒకేసారి చేరుకొని వారి ప్రతిభను చాటారు. పుర ప్రజలు ఆనందోత్సాహాలతో స్వయం సేవకులపై పూల వర్షం కురిపించారు. సుమారు గత 15 రోజులుగా 8 నగర బస్తీ లలో దసరా ఉత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ వ్యక్తినిర్మాణం చేస్తూ, తద్వారా సమాజాన్ని, దేశ సంక్షేమంను ఆకాంక్షిస్తుం దని అన్నారు. ఈ 100 ఏళ్ల సంఘం పంచ పరివర్తన అనగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, పౌరవిధులు, స్వదేశీ,సామాజిక సమరసత ను సాధించాలని లక్ష్యాన్ని దేశప్రజలకు సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవాహ ఎల్ల భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, సంఘ వివిధ క్షేత్రాలు బజరంగ్‌దళ్ ,హిందూ వాహిని, తపస్, విశ్వహిందూ పరిషత్, ఏబీవీపీ, బిఎంఎస్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




నగర పురవీధుల గుండా దాదాపు 500 మంది గణవేశ్‌తో 340 మంది సాధారణ వేష స్వయం సేవక్‌లు పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ , హాజరైన వ్యవసాయ అధికారులు, బిజెపి నాయకులు

# ప్రధాన మంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీ డీకె అరుణ

**నారాయణపేట, అక్టోబరు11 ప్రభాతవార్త:** నారాయణపేట మండలం పరిధిలోని జాజాపూర్ గ్రామ రైతు వేదికలో జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ డీకె అరుణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకాన్ని జిల్లా రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ ద్వారా ఈ పథకాన్ని ప్రారంభించారు. దేశంలోని 100 జిల్లాలలో నారాయణపేట ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. ప్రతి సంవత్సరం రూ.960 కోట్లు కేటాయిస్తూ ఆరేళ్లపాటు ఈ పథకం కొనసాగుతుందని తెలిపారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు ఈ పథకం ఉపయోగకరమనిపేర్కొన్నారు. జిల్లాకు కేంద్రం ప్రత్యేక జాయింట్ డైరెక్టర్‌ను నియమించిందని వ్యవసాయ రంగంలో 36 అంశాలపై కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. రైతు సంఘాలు ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీ రుణాలు పొందవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నారాయణపేట ఎంపిక కావడం అభివృద్ధికి నాంది అని అన్నారు. ఈ పథకం ద్వారా ఉత్పాదకత పెంపు, పంట వైవిధ్యీకరణ, నీటిపారుదల సౌకర్యాల మెరుగుదల సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు బీజేపీ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- రుద్రారం,ఎన్మన్ గండ్ల గ్రామాల్లో కలెక్టర్ పర్యటన
- బి. సి.బాలికల సంక్షేమ వసతి గృహం మధ్యాహ్నం భోజనం పరిశీలన
- వసతి గృహ సంక్షేమ అధికారిణి పై చర్యలకు ఆదేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు11,ప్రభాతవార్త:** నవాబుపేట మండలం రుద్రారం గ్రామం లో వర్షపు నీరు ప్రవహించిన డ్రైన్, చౌకధర దుకాణం, ఎన్మన్ గండ్ల గ్రామం లో చెరువు, బి. సి .బాలికల వసతి గృహం, ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్ మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్ నవాబ్‌పేట మండలం రుద్రారం, ఎన్మన్ గండ్ల గ్రామాల్లో పర్యటించారు. నవాబ్ పేట మండలం ఎన్మన్ గండ్ల గ్రామం లో బి.సి.బాలికల సంక్షేమ వసతి గృహం ను తనిఖీ చేశారు. వసతి గృహం లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ పాటించక నీళ్ళ సాంబార్‌తో, కూరగాయలు లేక -మిగతా4లో..


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్


సీపూర్ వాగుపై బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

- బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని గ్రామస్తుల నిరసన

**నర్వ, అక్టోబరు 11 ప్రభాతవార్త:** నర్వ మండలంలోని సీపూర్ కల్వాల్, రాయికోడ్ సీపూర్ గ్రామాల మధ్యలో బ్రిడ్జి నిర్మిస్తానని ఇచ్చిన హామీని పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సీపూర్ కల్వాల్ గ్రామాల మధ్యలో ఉన్న వాగుపై బ్రిడ్జిని మక్తల్ ఎమ్మెల్యే ప్రస్తుత మంత్రి వాకిటి శ్రీహరి బ్రిడ్జిని నిర్మిస్తానని హామీ ఇవ్వడం తోపాటు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు వచ్చాయని తెలిపారు. కానీ నెలలు గడుస్తున్నా ఇప్పటికీ బ్రిడ్జి నిర్మాణం ఊసే లేదన్నారు. ఎన్నికలొచ్చాయంటే ఈ బ్రిడ్జిపై అందరురాజకీయం చేస్తారే తప్ప నిర్మాణానికి నోచుకోలేక పోవడంతో ఆ గ్రామాలకు చెందిన ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జక్లేరు, పులిమామిడి, బొందల కుంట, మంతన్‌గౌడ్, రాయికోడు గ్రామాల చెరువుల అలుగులు పారడంతో నీరుఅధికమై సిపూర్ కల్వల గ్రామాల మీదు గా కృష్ణా నదిలోకి ప్రవహిస్తుంటాయి. ఈ సమయంలో సిపూర్ నుండి కల్వాలకు వెళ్లే దారిలో నిర్మించిన బ్రిడ్జిపై నీళ్లు ఎక్కువగా ప్రవహిస్తుంటాయి. దీంతో రాకపోకలు నిలిచిపోయిప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. బ్రిడ్జిపై నుంచి నీరు పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. సిపూర్ గ్రామ ప్రజలు నిత్యవసరాల కోసం కల్వల గ్రామానికి కానీ, వివిధ పనుల నిమిత్తం రాయికోడు గ్రామం మీదుగా నర్వ మండల కేంద్రా నికి వెళుతుంటారు. ఒక్కోసారి వర్షం అధికంగా కురవడంతో వారం రోజులపాటు నీళ్ల పారుతుంటాయి. ఆ సమయంలో నిత్యవసరాల తో పాటు, ఆసుపత్రులకు వెళ్లాలనుకున్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఎదుర్కోవలసి వస్తుంది. గతంలో బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు నిధులు మంజూరయ్యాయని చెబుతున్నారు. కానీ ఇప్పటికీ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో గ్రామస్తులం తా ఒక్కటై వాగుపై నిరసన తెలిపారు. దీంతో సీపూర్ గ్రామానికి వెళ్లే ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని గ్రామ స్తులు, రైతులువేడుకుంటున్నారు. కార్యక్రమంలో సుదర్శన్‌గౌడ్, రంగారెడ్డి, డి.అంజి, ఈశ్వర్, శివారెడ్డి గ్రామస్తులు, పాల్గొన్నారు.

- గుంతలమయంగా నారాయణపేట-మక్తల్ రహదారి

**ఊట్కూర్, అక్టోబరు11 ప్రభాతవార్త:** గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా నారాయణపేట-మక్తల్ ప్రధాన రహదారి బీభత్సంగా మారింది. రహదారిపై పెద్ద చిన్న గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు సాఫీగా నడవలేని పరిస్థితి నెలకొని, ప్రయాణికులు ప్రమాద భీతితో ప్రయాణిస్తు న్నారు. ప్రతిరోజు ఈ రహదారిపైప్రయాణించడం భయంకరంగా మారింది. చిన్న తప్పిదం పెద్ద ప్రమాదానికి దారితీసే పరిస్థితి ఉంది" అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు అధికారులు తక్షణమే స్పందించి రహదారిపై మరమ్మత్తు పనులు చేపట్టాలని, రాకపోకలకు సౌలభ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# అధ్వానంగా రోడ్లు గుంతల ప్రయాణం


గుంతల మయంగా మారిన రోడ్డు

- ప్రతి సంవత్సరం అదే కథ - వాగు దాటలేని దురవస్థ

వర్షాకాలంలో మూడు గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు


రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న రోడ్డు

**ఊట్కూర్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల పరిధిలోని పులిమామిడి, బిజ్వార్, అవుసలోనిపల్లి గ్రామాల మధ్య రహదారులపై ప్రతి వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మూడు గ్రామాల మధ్య రాకపోకలను సులభతరం చేయడానికి హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాల్సిన అవసరం తక్షణమే ఉందని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం పేర్కొన్నారు. వర్షాలు ప్రారంభమవగానే పులిమామిడి చెరువు కట్ట మలుపు వద్ద, అలాగే బిజ్వార్ - అవుసలోనిపల్లి వాగుపై నీరు ఉధృతంగా ప్రవహించడం వల్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని ఆయన వివరించారు. ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన లో లెవెల్ బ్రిడ్జిలు ప్రస్తుతం ధ్వంసమై, వాటిపై నీరు ప్రవహించడంతో రహదారి గుంతలమయం అయిందని తెలిపారు. ఈ రహదారిపై ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు, కార్లు, భారీ వాహనాలు తరచుగా ప్రయాణిస్తున్నప్పటికీ, ప్రజల ప్రయాణం ప్రాణసంకటంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆంఅండ్‌బి శాఖ అధికారులు స్పందించి హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మించాలి. అప్పుడే గ్రామాల ప్రజలు ఈ సమస్యల నుంచి విముక్తి పొందుతారని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# చేపల వేటకు వెళ్లి అన్నదమ్ములు మృతి

**అడ్డాకుల, అక్టోబరు 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బలీదుపల్లి చెక్ డ్యామ్‌లో చేపల వేటకు వెళ్లి ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే బలీదుపల్లి గ్రామానికి చెందిన మంద యాదయ్య కీ॥ మంద మన్నెమ్మ నలుగురు కుమారులు బతు కుదెరువు కోసం హైదరాబాదులో ఆటో నడుపుకుంటూ జీవనం కొనసా గించేవారు. వాళ్ళ అమ్మ మంద మన్నెమ్మ మొదటి వర్ధంతి కి సొంత గ్రామమైన బలీదు పల్లికి శుక్ర వారం వచ్చి కార్యక్రమాన్ని చేసుకున్నారు. శనివారం మధ్యాహ్నం ప్రాంతంలో బలీదుపల్లి చెక్ డ్యాంలో చేపల వేటకు వెళ్లి ఇద్దరు అన్నదమ్ములు మంద సుధాకర్(30) మంద సాయి (23) చెక్ డ్యామ్‌లో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మంద సుధాకర్‌కు ఇద్దరు సంతానం ఒక కుమార్తె ఒక కుమారుడు అతని భార్య మమత శోకసంద్రంలో మునిగి పోయారు. విషయం తెలుసుకున్న స్థానిక అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


చేపల వేటకు వెళ్లి మృతి చెందిన అన్నదమ్ములు

# వృద్ధ దంపతుల మృతదేహాలు లభ్యం

- బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



**జడ్చర్ల, అక్టోబరు11,ప్రభాతవార్త:** జడ్చర్ల మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబటాపూర్ గ్రామానికి చెందిన తానేం బాలయ్య రాములమ్మ దంపతులు మూడు రోజుల క్రితం కిష్టారం గ్రామానికి వెళ్లి వస్తుండగా.. కిష్టారం గ్రామ పోతిరెడ్డి చెరువు అలుగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అలుగులో ప్రమాదవశాత్తు జారిపడి వృద్ధ దంపతులు ఇద్దరు గల్లంతైన విషయం తెలిసిందే. గత మూడు రోజులుగా ప్రభుత్వ యంత్రాంగం ఆర్ఎఫ్ సిబ్బంది వృద్ధ దంపతుల మృతదేహాల కొరకు గాలింపు చర్యలు ముమ్మరంగా చేపట్టారు. దీంతో గల్లంతైన మూడోరోజు శనివారం తనేం బాలయ్య రాములమ్మ దంపతుల మృతదేహాలను ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది వెతికి తీశారు. దీంతో సంఘటన స్థలం వద్ద మృతుల కుటుంబ సభ్యులు గ్రామస్తుల రోదనలు మిన్నంటాయి. మూడు రోజుల నుండి గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను వెలికి తీసిన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని అధికారులు గ్రామస్తులు అభినందించారు.

**వృద్ధ దంపతుల మృతి బాధాకరం:** కిష్టారం గ్రామం అంబటాపూర్ గ్రామానికి చెందిన బాలయ్య, రాములమ్మ దంపతులు పోతిరెడ్డి చెరువు అలుగులో పడి గల్లంతయి మృతి చెందడం బాధాకరమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. శనివారం కిష్టారం, అంబటాపూర్ గ్రామానికి వెళ్లి మృతదేహాలకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. -మిగతా4లో..

# వైద్య విద్యార్థిని ప్రియకు 'యెన్నం' చేయూత

- విద్యానిధి నుంచి రూ.25 వేల చెక్కు అందజేత

**మహబూబ్‌నగర్, అక్టోబరు11,ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ నగరానికి చెందిన ప్రజాజ్యోతి దినపత్రిక జర్నలిస్టు శామ్యూల్ సుందర్, పార్వతి ప్రసన్నల కుమార్తె సి.ప్రియా ఏంజిల్ కు నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ నందు రాష్ట్ర స్థాయిలో 5600 ర్యాంకు సాధించి, మొదటి ఫేజ్‌లోనే వనపర్తి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నందు ఎంబిబిఎస్ సీటు పొందింది, కానీ తన కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడం వలన ఆమె కళాశాల ఫీజును కూడా చెల్లించలేని దీనస్థితిలో ఉన్నట్లు స్థానిక పాత్రికేయ మిత్రులు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకుపోగా, -మిగతా4లో..


ప్రియను అభినందిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

# చర్లకోల లక్ష్మమ్మకు ఘన నివాళి

- మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి మాతృమూర్తి ఏకాదశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు


లక్ష్మమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు

## రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

**మహబూబ్‌నగర్ (చిన్న చింతకుంట) అక్టోబరు 11 ప్రభాతవార్త :** మండలంలోని నెల్లికొండి గ్రామంలో శనివారం రేషన్ దుకాణాన్ని తహసిల్దార్ ఎల్లన్న తనిఖీ చేశారు. రేషన్ దుకాణం 8కు 155 క్వింటాల బియ్యం రావడం జరిగింది.దీనిలో 95 క్వింటాల రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు తహసిల్దార్ తెలిపారు.రెం డు రోజులలో మిగతా రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డీలర్‌ను ఆదేశించారు. రేషన్ బియ్యంకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రత్యేక నిఘా పెట్టినట్లు తహసిల్దారు తెలిపారు. రేషన్ దుకాణాలలో వచ్చిన బియ్యాన్ని లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని మండలంలోని రేషన్ డీలర్లకు సూచించారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించాలని చూస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్

## ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

**ప్రతినెల 1వ తేదిన వేతనాలు ఇవ్వాలని వినతి**

**ధన్వాడ, అక్టోబరు 11 ప్రభాతవార్త :** తెలం గాణ రాష్ట్రంలో గత ఎన్నికల ముందు హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్క్ దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న అప్పటి తెలంగాణ పిసిసి అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడ్డ నెలలోపు సమగ్ర శిక్ష ఉద్యోగు ల సంఘ నాయకులను పిలిచి పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రభు త్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య పరిష్కార రూపం దాల్చలేదు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమ బద్ధీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటి తారీకు నాడు వేతనాలు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న జిల్లా ప్రభుత్వ సెక్టోరియల్ అధికారుల, జిల్లా సమగ్ర శిక్ష సిబ్బంది, మండలంలోని ఎంఆర్సి లో పనిచేస్తున్న సిబ్బంది పాఠశాలలలో పనిచేస్తున్నటువంటి (పిఈటి) సమగ్ర శిక్ష ఉద్యోగులకు నేటి వరకు వేతనాలు రాలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## వలస కార్మికుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి : సీపీఎం

**నారాయణపేట టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** మహారాష్ట్రలో ముంబాయి సుభాష్ నగర్‌లో భవన నిర్మాణ పనులలో పనిచేస్తూ ఈనెల 8న సాయంత్రం నాలుగు గంటల సమయంలో 16వ అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మరణించిన వలస కార్మికుడి కావాలి యాదయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. వెంకట్రామి రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండమీది బాల్ రామ్ డిమాండ్ చేశారు. శనివారం నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వలస కార్మికులకు సమగ్ర చట్టం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దీనివల్ల చాలామంది వలసలలో ఉండి చనిపోయిన వారి కుటుంబాలు అనాధ కుటుంబాలుగా మారుతున్న దుస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ముంబై లో నాకా యూనియన్ నాయకులు నర్సింహ, భీమప్ప,మోహన్ తదితరులు ఆందోళన చేసి బిల్డర్ నుండి మృతిడి కుటుంబానికి రూ. 10 లక్షలు ఇప్పించారన్నారు. నిరుపేద వలస కార్మికుడు కావలి యాదప్ప కుటుంబమును ప్రభుత్వం ఆదుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పందించాలని కోరారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా నేతలు గుండెగారి దస్తప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప , గొల్ల మల్లేష్ ,చుక్క గోవిందు, సుదర్శన్, సీత తదితరులు ఉన్నారు.



మృతి చెందిన వలస కార్మికుడికి నివాళులర్పిస్తున్న నాయకులు

## రైతుల శ్రేయస్సు కోసమే వడ్ల గ్రైన్ యంత్రము

**మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి**

**నారాయణపేట టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** రైతుల శ్రేయస్సు కోసమే నారాయణపేట మార్కెట్ యార్డ్‌లో ఆటోమెటిక్ వడ్ల గ్రైన్ ఏర్పాటు చేయడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంత్రం ఏర్పాటు వల్ల ఎలాంటి హమాలీలు అవసరం లేకుండా ఆటోమెటిగ్గా ధాన్యమును మిషన్ తీసుకొని జల్లెడ హై స్పీడ్ ఫ్యాన్ ద్వారా శుభ్రపరిచి తాలు మట్టి పెడ్డలు, దుమ్ము ఇతర వ్యర్థాలు శుభ్రపరిచి అట్టి ధాన్యాన్ని నేరుగా సంచుల్లో లేదా ట్రాక్టర్ ట్రాలిలో నిప్పుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో బోయ శరణప్ప, జి వెంకటయ్య, రాజారెడ్డి, చిన్న నర్సప్ప, శివకుమార్, రంగుతో బాటు వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.



వడ్ల గ్రైన్ యంత్రము ఏర్పాటు చేసిన దృశ్యం

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**దామరగిద్ద, అక్టోబరు 11 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని దామరగిద్ద శివారులో గల రైతుల పొలాలను సిపిఎం బృందం పరిశీలించింది. ఇటీవల కాలంలో పత్తి పంట వైరస్ సోకి నష్టపోవడం వల్ల ఆశించిన పంట రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి అందే పరిస్థితిలో లేదని రైతులు సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఎకరానికి 20నుండి 25వేల రూపాయలు పెట్టుబడి అయినప్పటికీ పంట పూత కాత దశలో అధిక వర్షాలు పడటం వల్ల వైరస్ సోకి ఆశించిన పంట చేతికి రావడం కష్టమైందని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు గోపాల్ మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాలు పడడం వల్ల రైతులకు అపార నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో పత్తి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి ఎకరానికి రూ. 30 వేల పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించకపోతే రైతులతో కలిసి గట్టి ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్, నాయకులు నరసింహ, కనకప్ప, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

## మూలమల్ల రోడ్డు పనులు ప్రారంభం

**ఆత్మకూర్ అక్టోబర్ 11, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో వీటి రోడ్డు నిర్మాణ పనులకు గాను తాత్కాలిక మరమ్మత్తులు నిమిత్తం రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరు చేయడంతో రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ మేరకు శనివారం రోజు గద్వాల్ నుండి ఆత్మకూర్ కు బస్సులు నడిపే కార్యక్రమంలో భాగంగా రోడ్డు మరమ్మతులు చేయాలంటూ గ్రామస్తు లు కోరడంతో రాష్ట్ర మంత్రి తక్షణమే ప్రతి లక్షల రూపాయల నిధులను విడుదల చేసినట్లుగా ములమల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డ విలేకరులకు తెలిపారు. గద్వాల్ నుంచి ఆత్మకూర్ కు బస్సులు ప్రస్తుతం ప్రదర్శిని జూరాల డాం మరియు మస్తీపూర్ గ్రామాల మీద నడుస్తున్న నేపథ్యంలో తమ గ్రామం మీదగా బస్సులు నడపాలంటూ విజ్ఞప్తి చేయడంతో రోడ్డు నిర్మాణ పనులకు గాను నిధులు మంజూరు చేయడంతో పనులను ప్రారంభించినట్లుగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్ రంగన్న గౌడ్ తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



రహదారి పనులు ప్రారంభిస్తున్న నాయకులు

## నేడు ధన్వాడలో పిరమిడ్ ధ్యానము

**ధన్వాడ, అక్టోబరు11 ప్రభాతవార్త :** మండలంలోని మణిపురం తాండ దగ్గర్లో యన్.యన్ నాయుడు అండ్ సన్స్ ఫామ్ హౌస్ దగ్గర ఉదయము 9 గం.ల నుండి సాయంత్రం 6 గంటలకు జగద్గురు బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఏర్పాటు చేసినటువంటి పిరమిడ్ ధ్యానము డా.రామకృష్ణ జ్ఞాన ప్రబోధకుడిచే ధ్యాన క్లాసులు నిర్వహించబడును. మధ్యాహ్నం ధ్యాన ప్రసాదం ఉంటుంది. కావున అధిక సంఖ్యలో ధ్యాన పరులు రావాల్సిందిగా నిర్వాహకులు శ్రీనివాస్ నాయుడు, కెంచే హరినాథ్, శైలజ, కెంచే రేణుక,సంద ఆంజనేయులు, నీలి బాలరాజ్, సంద రాజశేఖర్ తదితరులు తెలిపారు.

# అన్నదాతలు ఆర్థికంగా ఎదిగేందుకు అధికారులు కృషి చేయాలి

**గద్వాల టౌన్ అక్టోబర్ 11, ప్రభాత వార్త:** ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన ద్వారా అన్నదాతలు ఆర్థికంగా ఎదిగేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనకు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికవడంతో శనివారం ఢిల్లీలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా, గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, రైతులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేల సారవంతతను బట్టి రైతులు విభిన్న పంటలు వేసేలా ప్రోత్సహించడం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉత్పాదకత పెంచడం, అధిక దిగుబడులు సాధించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. వ్యవసాయ శాఖతోపాటు మత్స్య, పశుసంవర్ధక, ఉద్యానవన, నీటిపారుదల, బ్యాంకింగ్, తదితర 11 శాఖల సమన్వయంతో ఈ పథకాన్ని జిల్లాలో ముందుకు తీసుకు పోవడం జరుగుతుందన్నారు.పీఎండిడికేయూ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, గోదాముల నిర్మాణానికి సైతం అవకాశం ఉందన్నారు. గోదాములు నిర్మించడానికి నాబార్డ్ ద్వారా 50 సబ్సిడీ రుణాలు వస్తున్నందున గ్రామ, మండల స్థాయిలో కూడా ఔత్సాహికులు గోదాములు నిర్మించుకునేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసే విషయంలో బ్యాంకర్లు ముందుండాలని, వ్యవసాయ రంగంలో జిల్లా ప్రగతి సాధించేందుకు దోహదపడాలని కోరారు. రైతులు సాయిల్ హెల్త్ కార్డును తీసుకొని వాటికి అనుగుణంగా ఎలాంటి పంటలు వేయాలో వ్యవసాయ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. ఒకే పంటపై దృష్టి సారించకుండా విభిన్న పంటలు సాగు చేస్తున్నప్పుడు ఉత్పాదకత పెరిగి ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. జిల్లాలో జూరాల, నెట్టెంపాడు, సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 2.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుండగా మరికొన్ని ప్యాకేజీ పనులు త్వరలోనే పూర్తి చేసి అదనంగా 40 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని రైతులకు ఈ ఏడాది రూ.500 కోట్లకు పైగా వ్యవసాయ రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రుణాల విషయంలోనూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. జిల్లాలో 50 ఎకరాల్లో వ్యవసాయ విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి మండలానికి 20 నుంచి 30 మంది రైతులను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది మిగతా రైతులకు స్ఫూర్తినివ్వాలని పేర్కొన్నారు. ప్రతి 15 రోజులకోసారి పథకం అమలు తీరుపై రివ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి దేశంలోనే జోగులాంబ గద్వాల జిల్లా మంచి ర్యాంకు సాధించేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఇన్చార్జి డిపిఓ జగ్గు నాయక్, ఏడీఏ సంగీతలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న మోడీ , తిలకిస్తున్న జిల్లా అధికారులు




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

## ఓటు చోరీకి పాల్పడి బిజెపి గద్దెనెక్కింది

**కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి**

**దేవరకద్ర, అక్టోబరు 11 ప్రభాతవార్త:** ఓటు చోరీకి పాల్పడి దేశంలో బిజెపి గద్దెనెక్కిందని, మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, బిజెపి ప్రభుత్వం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తుందని కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఓటు చోరీ విధానానికి వ్యతిరేకంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కౌకుంట్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వెంకటగిరి, రేకులంపల్లి, ముచ్చింతల, గ్రామాలలో ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు మాట్లాడుతూ ఓట్ చోరీకి వ్యతిరే కంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా భారత రాజ్యాంగం కల్పించిన హక్కు కాపాడుకునే ప్రయత్నంకు అందరూ సంతకం చేసి, ఓటు చోరీ వ్యతిరేక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామం నుండి ఓటు చోరీకి వ్యతిరేకంగా ప్రతి గ్రామంలో 100 మందికి తగ్గకుండా సంతకాల సేకరణ చేపట్టాలని పిలుపునిచ్చి, సంతకాల సేకరణ కార్యక్రమంలో స్వయంగా పాల్గొ న్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాలను నిర్ణయిస్తారని, ఎంతో ప్రాధాన్యత కలిగిన ఓటు హక్కును ఓటు చోరీ చేయడం ద్వారా బిజెపి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసిందన్నారు. రాహుల్‌గాంధీ ప్రశ్నించిన విధంగా డిజిటల్ ఓటర్ లిస్ట్ ఇంతవరకు రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచడం లేదు. ఎన్నికలు జరిగినప్పుడు సీసీటీవీ ఫుటేజ్ కూడా అందుబాటులో ఉంచడం లేదు. ఎంపీ ఎలక్షన్‌లో ఒక కోటి మంది దొంగ ఓటర్లను బిజెపి పార్టీ వాళ్ళు చేర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు నరేష్ కుమార్, ఓబిసి అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నరసింహారెడ్డి, వడ్ల సూరి, ప్రభు, రవీందర్ రెడ్డి, ఎండి నజీర్, హాజీ పాషా, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కౌకుంట్ల, వెంకటగిరి, ముచ్చింతల, తిరుమలాపూర్, గ్రామాలలో ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

## చెరుకు రైతులకు సబ్సిడీలను కొనసాగించాలి: రాజన్న

**ఆత్మకూర్ అక్టోబర్11, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాపితంగా చెరుకు రైతులకు కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ సంఘం ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడీలను 2026 మరియు 27 సంవత్సరానికి సంబంధించి సబ్సిడీలను యధావిధిగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో జరిగిన ఆత్మకూర్ జోనల్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులకు క్వింటాలకు 8,150 ఇస్తున్న నేపథ్యంలో చెరుకు రైతులకు సైతం టన్నుకు ఆరువేల రూపాయలు చెల్లించాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే చెరుకు కటింగ్ సీజన్ సమయంలో కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ సంఘం యాజమాన్యం రైతులకు అనుగుణమైన చర్యలు తక్షణమే చేపట్టాలని కొత్తకోట నుండి చెరుకు ఫ్యాక్టరీ సంఘం వరకు బైపాస్ రోడ్డును యాజమాన్యం సొంత నిధులతో నిర్మించి చెరుకు రవాణాకు సహకరించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు అందులో భాగంగానే ఈనెల 18వ తేదీన ఆత్మకూరు మరియు శాంతినగర్ జోనల్ కమిటీ సమావేశాల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాపితంగా కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యాజమాన్యం అధికారులకు వినతిపత్రం సమర్పించేందుకు భారీగా తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి మాసన్న అధ్యక్షత వహించగా ఉమ్మడి జిల్లా నాయకులు చంద్రసేనారెడ్డి, నారాయణ, వాసారెడ్డి, ఆంజనేయులు తదితరులతో పాటుగా పలువురు చెరుకు సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఉమ్మడి జిల్లా సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు రాజన్న

## నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి : డీఎస్పీ ఎన్.లింగయ్య

**నారాయణపేట, అక్టోబరు 11 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీసు అధికారులతో డీఎస్పీ ఎన్.లింగయ్య పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా పరిధిలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పెండింగ్ కేసులను త్వరగా చేదించాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల ఇన్వెస్టిగేషన్‌లో నాణ్యత ఉండాలని ఎస్ఓపి ప్రకారం దర్యాప్తు జరిపి కేసులు ఛేదించాలని తెలిపారు. కేసుల్లో శిక్షల శాతం పెరగాలంటే ప్రతి దశలో పారదర్శకంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ దాఖలు వరకు ప్రతి అంశాన్ని కూలంకషంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా గంజాయి గుట్కా పేకాట వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దాడులు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలన్నారు. ఫోక్సో ఎస్సీ/ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన విచారణ పూర్తి చేసి 60 రోజుల్లో చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. ప్రతి అధికారికి స్టేషన్ మేనేజ్మెంట్ ఇన్వెస్టిగేషన్‌పై పూర్తి అవగాహన ఉండాలని రోజువారీ కేసులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. సైబర్ నేరాలు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచిం చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని గ్రామాల్లో సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని డీఎస్పీ లింగయ్య ఆదేశించారు. ఈ సమావేశంలో సీఐ శివశంకర్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాముడు, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న డీఎస్పీ లింగయ్య

## గురుకుల ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయాలి

**నారాయణ పేట,అక్టోబరు11 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకుల సంస్థల్లో భర్తీ చేయని 1800 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అభ్యర్థులు ఎంపీ డీకే అరుణకి వినతిపత్రం సమర్పించారు. హైకోర్టు తీర్పు ప్రకారం తదుపరి మెరిట్ అభ్యర్థులతో ఖాళీలను భర్తీ చేయాలని వారు కోరారు. గురుకుల వ్రాత పరీక్షలో మెరిట్ పొంది సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న హెచ్.నర్సింహా, శివరాజ్, రాకేష్, అలీం పాషా, సుహాన్, రాజ్ తదితరులు ఎంపీని కలిశారు. కోర్టు తీర్పు వచ్చి 20 రోజులు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని తెలిపారు. ఒకే సమయంలో బహుళ పోస్టులకు నోటిఫికేషన్లు ఇస్తే ఖాళీలు మెరిట్ లిస్ట్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని సుప్రీంకోర్టు గతంలో సూచించిందని గుర్తుచేశారు. దీనిపై ఎంపీ డీకే అరుణ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



ఎంపి డికె అరుణకు వినతి పత్రమిస్తున్న దృశ్యం

## కాలువలో పడి వ్యక్తి మృతి

**కేసు నమోదు చేసిన పోలీసులు**

**ఖిల్లా గణపురం అక్టోబర్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సోలిపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. గుండేడు గ్రామానికి చెందిన బూపని మణెమ్మ 31 సంవత్సరములు వృత్తి కూలి. తన భర్త యగు బోయ వెంకటయ్య 35 సంవత్సరములు. ఈనెల 10న తన భర్త బంధువురామస్వామి తో కలిసి మృతుడి అత్తగారి గ్రామం సోలిపూర్ వెళ్ళాడని అక్కడ మద్యం సేవించాడనిఒకసారి తీసుకువచ్చిన మళ్లీ మధ్యాహ్నం సమయంలో తాగిన మత్తులో బయటకు వెళ్లి తిరిగి రాలేదని గ్రామస్తులు సోలిపూర్ నుండి రుక్కనపల్లి గ్రామంవెళ్లే సమీపంలో కాలువలో పడి వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు తెలిపారని అక్కడికి వెళ్లి తాము చూసేసరికి తన భర్త వెంకటయ్య మృతి చెందాడని తన భర్త మరణం పట్ల తనకు ఎటువంటి అనుమానం లేదని మణెమ్మ తెలిపిందని దీనిపై ఎస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గోశాలకు గోవుల తరలింపు

**చిన్న చింతకుంట, అక్టోబరు 11 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం భక్తులు కానుకల రూపేనా స్వామివారికి కోడె దూడలను సమర్పించడం ఆనవాయితీ. స్వామివారికి భక్తులు మొక్కుబడితో సమర్పించిన నాలుగు గోవులను శనివారం హన్వాడ మండలం చిన్నదర్పల్లి గ్రామంలోని శ్రీలక్ష్మి గోశాలకు తరలించారు.ఈకార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఈవో మదనేశ్వర్ రెడ్డి, పాలక మండలి సభ్యులు భాస్కర చారి, కమలాకర్ పాల్గొన్నారు.




గోశాలకు గోవులను తరలిస్తున్న దృశ్యం

## పాఠశాలలు బంద్ చేయించిన ఏబీవీపీ నాయకులు




పాఠశాలలు బంద్ చేయిస్తున్న ఎబివిపి నాయకులు

**నారాయణపేట టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో సైతం పాఠశాలలు కొనసాగించడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలో బంధు చేయించారు. అనంతరం పలువురు ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సెలవులకు వ్యతిరేకంగా పాఠశాలలను కొనసాగించద్దని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు మరోమారు పునరావృతం అయితే ఆందోళన చేపడుతామన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి మన్నే సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేష్, పూర్తి కాలేజీ ప్రెసిడెంట్ భరత్, ఎస్‌వీఎస్ కళాశాల ప్రెసిడెంట్ తరుణ్, ఇంతియాజ్, అభి, శివ, క్రాంతితో బాటు తదితరులు ఉన్నారు.

## గడ్డి మందు తాగి మహిళ ఆత్మహత్య

**ఊట్కూర్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండలం ఏడవెల్లి గ్రామంలో మతిస్థిమితం సరిగా లేని మహిళ గడ్డి మందు తాగి మృతిచెందిన దుర్ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పసుల రాజు అనే రైతు ఏడవెల్లి గ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. రాజు తమ్ముడు నాలుగేళ్ల క్రితం మృతిచెందగా, పెద్దక్క అంజమ్మకు మతిస్థిమితం సరిగా లేకపోవడంతో ఆమె పోషణ బాధ్యతను రాజు తీసుకున్నాడు. రాజు భార్య దసరా పండుగకు హైదరాబాద్ వెళ్లిన నేపథ్యంలో, అక్టోబర్ 10 ఉదయం రాజు పొలానికి వెళ్లి సాయంత్రం ఇంటికి చేరగా అంజమ్మ నోటి నుండి నురగ కక్కుతూ కనిపించింది. విచారించగా గడ్డి మందు తాగినట్టు తెలిపింది. వెంటనే రాజు అంజమ్మను మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యుల సూచన మేరకు మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది.ఈ సంఘటనపై ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కేజీబీవీ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం




అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట,అక్టోబరు11 ప్రభాతవార్త:** విజన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నారాయణపేట జిల్లా కేంద్రంలోని గురుకుల కేజీబీవీ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విజన్ సంస్థ కోఆర్డినేటర్ రవికుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.జనవరి26 నాటికి నారాయణపేట జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడం లక్ష్యమని తెలిపారు.విజన్‌సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం దేశవ్యా ప్తంగా 450 జిల్లాలలో కొనసాగుతోందని 250కిపైగా ఎన్‌జీఓలు ప్రభుత్వ పోలీస్ ఇతర విభాగాల సహకారంతో గత రెండేళ్లలో దాదాపు 4 లక్షల బాల్య వివాహాలను అడ్డుకున్నామని ఆయన పేర్కొన్నారు.గ్రామాలు పట్టణాల్లో బాల్య వివాహాలు జరగకుండా పూజారులు, పాస్టర్లు, ఇతర మతపెద్దలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ సిబ్బంది అశోక్, రమేష్, శైలజ, స్వప్న, అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాత క్యాంటిన్‌లో రైతులకు మేలు

**జిల్లా కోఆర్డినేటర్ ఫెర్రీరాయ్**




అన్నదాత క్యాంటీన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ ఫెర్రీరాయ్ మండల ఇంచార్జీ సుధాకర్ గౌడ్

**లింగాల, అక్టోబరు 11 ప్రభాతవార్త:** అన్నదాత క్యాంటీన్‌లో రైతులకు కావాల్సిన పనిముట్లు అందిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఫెర్రీరాయ్, మండల ఇంచార్జీ సుధాకర్‌గౌడ్ తెలిపారు. శనివారం లింగాల మండల కేంద్రంలో అన్నదాత క్యాంటీన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ ఫెర్రీరాయ్, మండల ఇంచార్జీ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ సేవ్ ఎర్త్ మిషన్ అధ్వర్యంలో ఇ అన్నదాత వారి సహకారంతో ఇ అన్నదాత క్యాంటీన్‌లో నిత్యవసర సరుకులు, గ్రోసరీ ఐటమ్స్ 50 శాతం సబ్సిడీతో ఇవ్వనున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో ఇ అన్నదాత క్యాంటీన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇ అన్నదాత క్యాంటీన్‌లో రైతులం దరికీ వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు రైతులు కావాల్సిన వాటిని అందించనున్నట్లు తెలిపారు. వడ్డీ లేకుండా ముద్రలోన్స్ మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఏజెంట్‌లు, కళ్యాణ్, శ్రీకాంత్, నాగరాజు, ప్రభాకర్, బాలస్వామి, పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయం సేవక సంఘ శతాబ్ది ఉత్సవాలు



పథ సంచలన్ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

**నారాయణ పేట, అక్టోబరు 11 ప్రభాతవార్త :** నారాయణపేటలో అట్టహాసంగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా పథ సంచలన్ కార్యక్రమం పళ్ళ హనుమాన్ మందిరం నుంచి ప్రా రంభమై శ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. వీధులన్నీ జాతీయతా నినాదాలతో మార్మోగా యి. అడుగడుగునా ప్రజలు మహిళలు స్వయం సేవకులను పూలతో ఘనంగా స్వాగతించారు. వేలాదిగా స్వయం సేవకులు పాల్గొని దేశభక్తి ఉత్సాహాన్ని ప్రదర్శించారు. శ్రీ గార్డెన్‌లో జరిగిన బహిరంగ సభలో సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్ మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ నిర్మాణం సాధ్యమని అన్నారు. ఆర్ఎస్ఎస్ దేశవ్యాప్తంగా విభిన్న రంగాల్లో హిందుత్వం దేశభక్తి విలువలను వ్యాప్తి చేస్తోందని తెలిపారు. హిందుత్వం జీవన విధానం విశ్వశాంతికి ఆధారమని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇంటింటి జనజాగరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి మ్మ సరోదే, డా. మదన్ మోహన్ రెడ్డి, ముదిరాజ్ సంఘం రైతు సంఘం తదితర సంస్థలు స్వయం సేవకులకు పూలతో ఘన స్వాగతం పలికాయి.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎంపిక





మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**నారాయణ పేట, అక్టోబరు 11 ప్రభాతవార్త :** నారాయణ పేట పట్టణ కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎంపిక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులు ఎమ్మెల్సీ నారాయణ స్వామి సివిఆర్ భవన్ లో పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి డీసీసీ అధ్యక్షుడు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి కొత్త డీసీసీ అధ్యక్షులను ఎంపిక చేస్తున్నామని నారాయణ స్వామి తెలిపారు. జిల్లాలో మూడు రోజులపాటు కార్యకర్తల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకుంటానని చెప్పారు. డీసీసీ ఎన్నికల్లో అరుగురు అభ్యర్థులకు పోటీ అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ఎంపికలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తామని ఎవరి అభిప్రాయం కూడా విస్మరించబడదని హామీ ఇచ్చారు. సికింద్రాబాద్ కాంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ పార్టీ పునర్నిర్మాణంలో ఇది కీలక అడుగని అన్నారు. రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసే వారికి కాంగ్రెస్‌లో అవకాశాలు తప్పకుండా వస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యువతకు ప్రాధాన్యత ఇస్తూ పార్టీ బలోపేతం చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, సీనియర్ నాయకులు గౌస్ నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చర్లకోల లక్ష్మమ్మకు ఘన నివాళి

**- మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి మాతృమూర్తి ఏకాదశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు**



లక్ష్మారెడ్డికి పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలో కీ.శే.చర్లకోల లక్ష్మమ్మ ఏకాదశ దినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు శనివారం పలువురు రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై ఆమె చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ , సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్ మోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి హాజరై లక్ష్మమ్మ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా ఆవంచ లో జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య, బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పిట్టల మురళి, వైస్ చైర్మన్ దానిష్, తీళీళీ పార్టీ నాయకులు పాలాది ర్నామోహన్, గుడ్ల అంజి బాబు, సందీప్ గౌడ్, కొంగలి నాగరాజు, ఈటే శ్రీను, శివ, చందు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ముస్లింల మండల కమిటీ ఎన్నిక



ముస్లిం మండల కమిటిని ఎన్నుకున్న దృశ్యం

**నర్వ, అక్టోబరు 11 ప్రభాతవార్త:** నర్వ మండలంలోని ముస్లింల మండల నూతన కార్యవర్గాన్ని శనివారం నర్వ మండల కేంద్రంలోని జామియా మజీద్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా సాహెబ్ హుస్సేన్, బర్హాన్ సాహెబ్, జాయింట్ సెక్రటరీగా మహమ్మద్ మన్సూర్ సాహెబ్, ట్రెజరర్‌గా ఖలీల్ అహ్మద్‌తో పాటు ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. లంకాల బాబు మియా, షఫీ, ఆటో రఫీ, ఖతల్ సాబ్, ఫజల్, మౌలానా, మన్సూర్, ఖాజా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యవేక్షకులకు, ఇంచార్జీలకు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జడ్చర్ల, అక్టోబరు11, ప్రభాతవార్త :** ఆదివారం మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జుగనున్న సమావేశానికి పర్యవేక్షకులుగా , ఇంచార్జీలుగా వచ్చిన ఎఐసిసి సభ్యులు నారాయణ స్వామికి, పిసిసి అబ్జర్వర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ మెట్ట సాయికి మహబూబ్‌నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి, సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలి, లింగం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి లాభదాయకంగా ధన్ ధాన్య కృషి యోజన

**రైతులు వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి సారించాలి**

**వర్చువల్ గా ధన్ ధాన్య కృషి యోజన ప్రారంభించిన ప్రధానమంత్రి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



సమావేశానికి హాజరైన అధికారులు రైతులు

**బిజినేపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త:** జిల్లాలో ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజనను అమలు చేయాలనే నిర్ణయంతో జిల్లా రైతాంగానికి ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా మారబోతుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మావిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఢిల్లీ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా వెనుకబడిన 100 జిల్లాల్లోని రైతులకు వ్యవసాయానికి చేయూత నందించడానికి కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రయోజత్మకంగా మొదటి విడతలోనే నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజనను అమలు చేయాలనే నిర్ణయంతో నాగర్ కర్నూల్ జిల్లా రైతాంగానికి ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉండబోతుందని చెప్పారు. జిల్లా వ్యవసాయ రైతాంగానికి ఎంతో ప్రయోజనకరంగా ఉండేలా 11 శాఖల్లో అమల్లో ఉన్న 36 పథకాలను సమ్మిళితం చేసి ఈ పథకం అమలు కానుందని కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన అనేక ప్రయోజనాలను అందిస్తుందని, పంట దిగుబడిని పెంచడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మెరుగైన నీటిపారుదల పద్ధతులను ఈ పథకం ప్రోత్సహిస్తుంది అన్నారు. ఇది మార్కెట్ యాక్సెస్‌ను పెంచడం ద్వారా, వైవిధ్య భరితమైన పంటల నమూనాలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు మెరుగైన ధరలు సాక్షాత్కారానికి మద్దతు ఇస్తుందని తెలిపారు. వాతావరణ మార్పు ప్రభావాలను తగ్గించడానికి, పంట నష్టాలను తగ్గించడానికి స్థిరమైన వ్యవసాయ పద్ధతులు ప్రవేశపెట్టబడతాయన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నీటి లభ్యతతో సంవత్సరానికి మూడు పంటలు పండించే అవకాశం పుష్కలంగా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఖచ్చితమైన వ్యవసాయ సాధనాలను స్వీకరించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుందని, త్వరగా పాడైపోయే వస్తువుల వృధాను తగ్గించడానికి గ్రామస్థాయిలో నిల్వ, నీటిపారుదల, సరఫరా గొలుసు లాజిస్టిక్‌లను బలోపేతం చేస్తాయన్నారు. చిన్న, సన్నకారు రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుతున్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల వైపు రైతులు దృష్టి సారించాలన్నారు. వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాలైన పాడి పశువులు, గొర్రె, మేకలు, కోళ్ల పెంపకం చేపడితే మరింత లాభాలు పొందవచ్చన్నారు. ఉమ్మడి జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మావిళ్ళ పల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం కోసం రైతుల ఆదాయం రెండు రెట్లు చేయడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన పీఎం ధన ధాన్య కృషి యోజన ప్రారంభం కానుందని ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా మొదటి దశలో ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలోని రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా మాట్లాడుతూ రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో మొత్తం రూ.42,000 కోట్లకుపైగా విలువైన రెండు పథకాలు, పలు ప్రాజెక్టులకు పీఎం శంకుస్థాపన చేశారు. రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, వ్యవసాయం, రైతులకు దేశాభివృద్ధిలో ప్రదాన పాత్ర ఉందని పాల ఉత్పత్తిలో ప్రపంచంలో మనం ప్రథమ స్థానంలో ఉన్నామని చెప్పారు. రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, వ్యవసాయం, రైతులకు దేశాభివృద్ధిలో ప్రదాన పాత్ర ఉందని పాల ఉత్పత్తిలో ప్రపంచంలో మనం ప్రథమ స్థానంలో ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలెం వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా శాఖ పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, జిల్లా విజయ డైరీ డిడి, వివిధ శాఖల అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతు సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

**ఘనంగా కస్తూర్బా గాంధీ విద్యాలయంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం**




అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్

**లింగాల, అక్టోబరు 11 ప్రభాతవార్త:** అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం లింగాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కోనేరు స్వచ్ఛంద సంస్థ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడారు. అక్టోబర్ 11 తేదిన ప్రతి సంవత్సరం అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేయడానికి ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని తెలిపారు. మహిళాల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రుజువెల్ట్ పుట్టిన రోజు సందర్భంగా అక్టోబర్ 11 న అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి గుర్తించిందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు (విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం)పై వివక్షతపై అవగాహన పెంచడం కోసం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా రెగ్యులర్గా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే ఎదురు తిరిగి నిలదీయాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు చేసుకోరాదని సూచించారు. ఎక్కడైనా ముహూర్తం పెట్టినట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్1098. పోలీస్100 కి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ శారద, యాక్సిస్ టు జస్టిస్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు, యాక్సెస్ టు జస్టిస్ ఏరియా కోఆర్డినేటర్లు శ్రీనివాసులు, జాకీర్ హుస్సేన్, కల్పన, శివశంకర్, పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనవసర లింకులు ఓపెన్ చేయొద్దు

**- మత్తుతో జీవితం చిత్తు..**

**- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురుకులంలో అవగాహన కార్యక్రమం**



అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జడ్చర్ల, అక్టోబరు11, ప్రభాతవార్త:** జిల్లా ఎస్.పి. డి. జానకి ఆదేశాల మేరకు జడ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ గురుకుల బాలికల కళాశాలలో "ప్రజా భద్రత పోలీసు బాధ్యత" సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సురక్ష పోలీస్ కళాబృందం – షీ టీం, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమంలో విద్యార్థులకు చట్టపరమైన, సామాజిక అంశాలు వివరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విలువలతో కూడిన జీవనం గడపాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాల గురించి వివరించి, మోసపూరిత లింకులు/మెసేజ్‌లకు స్పందించవద్దని తెలిపారు. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 నంబర్‌ను



హాజరైన విద్యార్థులు

తెలియజేశారు. మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, వాటిని అరికట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్.పి సంకల్పం – మహబూబ్ నగర్ జిల్లాను గంజాయి రహిత జిల్లా చేయడం అని వివరించారు. మత్తు పదార్థాల తయారీ సరఫరా రవాణా/అమ్మకాల సమాచారం తెలిస్తే కంట్రోల్ రూం నంబర్ 8712659360 సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. బాల్యవివాహాలు చేయవద్దని, అలాంటి సందర్భాల్లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు ఫోన్ చేయాలని కోరారు. మొబైల్ ఫోన్ ను మన జీవితావసరాలకు ఉన్నత లక్ష్యాల సాధన కోసం వాడాలి కానీ అనవసర సోషల్ మీడియాలో సమయం వృధా చేయొద్దన్నారు. అనుమానాస్పద వ్యక్తులు/పరిస్థితులు గమనిస్తే డయల్100కు తెలియజేయాలని చెప్పారు. సురక్ష పోలీస్ కళాబృందం సభ్యులువిద్యార్థులకు పాటలతో సందేశాలు అందించారు.

**జిల్లా ఎస్.పి సందేశం:** ప్రజల సహకారంతో మహబూబ్ నగర్ ను నేర రహిత జిల్లా చేద్దాం." అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి అనిత మరియు అధ్యాపకులు టీమ్, షిటీమ్ సురక్ష పోలీస్ కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ పెండింగ్ డెలివరీ చేయాలి

**- ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిత్యం తనిఖీలు చేయాలి**

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ ఆదేశం**



రైస్ మిల్లులను తనిఖీ చేస్తున్న దృశ్యం



రైస్ మిల్లులను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జడ్చర్ల, అక్టోబరు11, ప్రభాతవార్త :** ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిత్యం తనిఖీలు చేయాలని, సీఎంఆర్ పెండింగ్ ఉంచొద్దని అంతా క్లియర్ అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. శనివారం కనకదుర్గ నవాబుపేట, సురేష్ బోయపల్లి, భాను భూత్పూర్, లక్ష్మినరసింహ అడ్డకల్, శ్రీరామ గండీడ్, లక్ష్మి బాలాజీ మహమ్మాదాబాద్ రైస్ మిల్లులను తనిఖీ చేశారు. ఖరీఫ్ 2024-25 సీఎంఆర్ పెండింగ్ రైస్ మిల్లులు 24 గంటలు నడిపించి అనుకున్న సమయానికి డెలివరీ చేయాలని రైస్ మిల్స్ యాజమాన్యాన్ని ఆదేశించారు. అలాగే ఖరీఫ్ 2024-25 కు సంబందించి మన జిల్లా 92 శాతం డెలివరీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన 8 పూర్తి చేయాలని రైస్ మిలర్లకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే జిల్లాలోని ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ లను పెండింగ్ ఎక్కువ గల రైస్ మిల్లులను ప్రతి రోజు సందర్శించి డెలివరీ అయ్యేలా చూడాలని ఆదేశించారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థి కావలి శ్రీవాణికి సన్మానం

**సన్మానించిన జడ్చర్ల డీగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు**



విద్యార్థిని కావలి శ్రీవాణిని సన్మాన దృశ్యం

**జడ్చర్ల, అక్టోబరు 11, ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యం.జడ్.సి చదువుతున్న కావలి శ్రీవాణి నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి గద్వాల ప్రభుత్వ మెడికల్ కళాశాల లో ఫ్రీ సీటు సాధించింది. ఈ విషయంపై డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.సుకన్య మాట్లాడుతూ కావలి శ్రీవాణి రోజు కళాశాలకు హాజరవుతూ మరో వైపు బాగా కష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించడం పట్ల మాకు చాలా గర్వంగా ఉందని అంతేకాకుండా విద్యార్థిని ఇదే కళాశాలలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సెంటర్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కావలి నర్సింహులు కుమార్తె కావడం మాకు చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థి శ్రీవాణినీ, తండ్రి నర్సింహులును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి సుకన్య, అధ్యాపకులు శ్రీనివాస్, రాఘవేంద్ర రెడ్డి, సులేమాన్, నర్మద, ప్రవీణ్, ఆంజనేయులు, రాజేశ్వరి, రూక్యబాను, పుష్పలత, తిరుపతయ్య తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ రైస్ పట్టివేత



పిడిఎస్ రైస్ పట్టుకున్న పోలీసులు

**ధన్వాడ, అక్టోబరు 11 ప్రభాతవార్త :** ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో బొలెరో వాహనంలో అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తుంటే ఎమ్నోన్ పల్లి గ్రామ శివారులో టాస్క్ ఫోర్స్ ధన్వాడ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషనుకు తరలించి విచారించారు. నర్వ మండలంలో పలు గ్రామాల్లో పిడిఎస్ రైస్ సేకరించి కర్ణాటక తీసుకెళుతున్నట్లు తెలిసింది. బొలెరో డ్రైవర్ నరేందర్ తండ్రి శాంతన్న, తిరుమలాయపల్లి, ఓనర్ బాలరాజు తండ్రి నాగప్ప, శ్రీరామ్ నగర్ కాలనీ కాగా మక్తల్ 15.60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని డిటి పంచనామా అనంతరం డ్రైవర్, ఓనర్ల లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ధన్వాడ ఎస్సై 2 సురేష్ తెలిపారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఇతరులకు అమ్మిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## మహిళా అదృశ్యం: కేసు నమోదు



కంప రమాదేవి (ఫైల్)

**లింగాల, అక్టోబరు 10 ప్రభాతవార్త:** ఓ మహిళా అదృశ్యమైన సంఘటన లింగాల మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపిన వివరాల ప్రకా రం లింగాల మండల కేంద్రానికి చెందిన కంప రమాదేవి (28) అనే మహిళ గురువారం ఉదయం 8 గంటల సమయంలో కూలీ పనులకు వెళ్తున్నానని తన కొడుకుతో చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. రాత్రి అయినా కూడా ఇంటికి రాకపోవడంతో తన భర్త తెలిసిన వారి ఇండ్లలో చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. భర్త కంప భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై గల దర్గాలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గాలు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించి పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే కసిరెడ్డితో పాటు పలువురు నాయకులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు యెన్నం భూపతిరెడ్డి, బృంగి ఆనంద్‌కుమార్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, ఎండి రషీద్, జక్కుల చిన్న జంగయ్య యాదవ్, రమాకాంత్‌రెడ్డి, నారాయణనాయక్, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## చికిత్స పొందుతున్న చిన్నారికి ఆర్థిక సాయం



**వెల్దండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** మండలంలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన గుమ్మకొండ చైతన్య డెంగ్యూ వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గండికోట రాజు పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. చిన్నారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలందరికీ ఇల్లు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి



లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేస్తున్న గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్‌రెడ్డి

**గండీడ్ అక్టోబర్ 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నట్లు గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు. శనివారం సల్కర్ పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన 10 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీ మ్నారాయణ, పంచాయతీ కార్యదర్శి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బసప్ప, మొగులయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సేవ్యానాయక్‌కు మనోధైర్యాన్ని కల్పించిన అభిమన్యురెడ్డి



సేవ్య నాయక్‌ను ఓదార్చుతున్న అభిమన్యురెడ్డి

**రాజాపూర్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సేవ్యానాయక్ సోదరుడు బోడగుట్ట తండాకు చెందిన అంగోత్ నర్సింగ్ ఇటీవలే అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి శనివారం వారి స్వగృహాని చేరుకొని వారి కుటుంబన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి దేవుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కలిగించాలని కోరారు. తమ్ముడిని కోల్పోయి బాధపడుతున్న సేవ్యానాయక్‌ను ఓదార్చి తానున్నానని ఎలాంటి సమస్య వచ్చినా నేనుంటానని ధైర్యాన్ని కల్పిస్తూ సేవ్యానాయక్‌ను ఓదార్చారు.

## వృద్ధ దంపతుల మృతదేహాలు లభ్యం



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా తక్షణ చర్యలుతీసుకుంటామని, తొందరలోనే కిష్టారం గ్రామానికి బీటీ రోడ్ మంజూరయ్యేలా చర్యలు చేపడతానని అలుగు వద్ద హై లెవెల్ నిర్మాణానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి:** పోతిరెడ్డి చెరువు ఘటన స్థలానికి చేరుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. వృద్ధ దంపతుల మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు కోడ్గల్ యాదయ్య, సుదర్శన్‌గౌడ్, శంకర్‌నాయక్, ఇంతియాజ్ ఖాన్ ఉన్నారు.

## వైద్య విద్యార్థిని ప్రియకు 'యెన్నం' చేయూత

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే సదరు వైద్య విద్యార్థిని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో టి మొదటి నుంచి కల్వకుర్తి లోని మైనారిటీ ప్రభుత్వ గురుకుల కళాశాల లో నాల్గవ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుకున్నాని, తనకు ఇంటర్మీడియట్ లో 960 మార్కులు వచ్చాయని, నీట్ లో సైతం రాష్ట్ర ర్యాంకు 5600 వచ్చిందని ఎమ్మెల్యే గారికి తెలిపారు. డాక్టర్ కావాలన్నది తన తండ్రి గారి ఆశయమని, తన తండ్రి ఆశయం కోసం చిన్నప్పటి నుంచి కష్టపడి బాగా చదువుతున్నాని ఎమ్మెల్యే గారికి తెలిపింది. తన తండ్రి ఆర్థిక పరిస్థితి బాగా లేదని తన కుటుంబ పోషణ కూడా కష్టంగా ఉందని ఎమ్మెల్యే గారికి వివరించారు, ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి, విద్యా నిధి నుంచి 25 వేల రూపాయలను వైద్య విద్య కోసం సదరు విద్యార్థినికి అందిస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి సరస్వతి పుత్రికలను ప్రోత్సహించేందుకు నగరంలోని పారిశ్రామిక వేత్తలు, వివిధ వ్యాపార రంగంలో అగ్రస్థానంలో నిలిచిన వారు, ఉద్యోగులు తమవంతుగా విద్యా నిధికి చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థిని, వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, పాత్రికేయులు అశోక్, శేఖర్ గౌడ్, రవీందర్, బాలు మరియు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా జిల్లా అధ్యక్షుల ఎన్నిక

### అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్



ప్రెస్ మీట్‌లో మాట్లాడుతున్న సంపత్ కుమార్

**గద్వాల (అలంపూర్) అక్టోబర్ 11, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా అధ్యక్ష ఎంపికకి సంబంధించి నల్గొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన. సంఘటన్ సృజన్ అభియాన్నల్గొండ జిల్లా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డా. ఎస్.ఏ.సంపత్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా అధ్యక్ష పదవి ఆదేశాల మేరకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. నల్గొండ జిల్లా అధ్యక్ష ఎంపికకి సంబంధించి నల్గొండ జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ, వేరే ఏ రాజకీయ పార్టీ లో లేని విధంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు భారత దేశంలో మొట్ట మొదటి సారి అత్యంత పారదర్శకంగా కార్యకర్తల అభిప్రాయం సేకరించి ,జిల్లా అధ్యక్షుని ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీలో జరుగుతుంది అని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్త. నుంచి పెద్ద స్థాయి నాయకుల వరకు అందరూ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ పడవచ్చు అని తెలిపారు. జిలా అధ్యక్షుని ఎంపిక ముఖ్యంగా కొన్ని అంశాల పైన ఆధారపడి ఉంటుంది అని సంపత్‌కుమార్ మీడియాకు తెలిపారు. అభ్యర్థికి ప్రజల్లో ఉన్న పేరు ప్రఖ్యాతలు ,జన సమీకరణ చేయగలిగే సామర్థ్యం, పార్టీలో కొనసాగిన సమయం.అంకిత భావంతో పార్టీకి పని చేసిన తీరు అందరినీ కలుపుకుని పోయి పార్టీని బలోపేతం చేయడం కృషి చేసే ఆలోచన ఉన్న వ్యక్తి అయి ఉండటం లాంటి కొన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని జిల్లా అధ్యక్షుని ఎంపిక జరుగుతుంది అన్నారు.బిస్వరాజ్ మహంతి ముఖాముఖి,ఒక్కొక్కరితో మాట్లాడి అభిప్రాయ సేకరణ చేసి నిర్ణయం తీసుకుంటారు అన్నారు.యిలా రాష్టంలో ఉన్న అన్ని జిల్లాలకు అధ్యక్షులను నియమించడం కోసం ప్రతి జిల్లాకి ఒక అబ్జర్వర్‌నీ ఇంచార్జినీ నియమించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బిస్వరాజ్ మహంతి ని,అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నల్గొండ జిల్లాకి అబ్జర్వర్‌గా నియమించడం జరిగింది. కనుక వారు ఈరోజు నల్గొండ జిల్లాకి రావడం జరిగిందన్నారు. వారు మరియు నల్గొండ జిల్లాకి సంస్థాగత నిర్మాణ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న సంపత్‌కుమార్,మరియు ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్, వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కాల్వ సుజాత ,నల్గొండ జిల్లా గ్రంధాలయ కమిటీ చైర్మెన్ హఫీజ్‌ఖాన్, నల్గొండ జిల్లామహిళా అధ్యక్షురాలు మాధవి,కొండేటి మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## వ్యక్తి తప్పిపోయాడన్న కేసును ఛేదించిన పోలీసులు

- గత నెల 28వ తేదీన తప్పిపోయిన రమేష్ నాయక్ పట్టుకున్న పోలీసులు
- 17 పేజీలలో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు రాసుకున్న రమేష్ నాయక్



వివరాలు వెల్లడిస్తున్న మద్దూరు పోలీసులు

**మద్దూరు, అక్టోబరు 11 ప్రభాతవార్త:** మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో గత 28వ తేదీన కంటి ఆస్పత్రి నిర్వహిస్తున్న రమేష్ నాయక్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటానని 17 పేజీల మరణ వాంగ్మూలం రాసి కనిపించకుండా పోయిన సంఘటన సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. తండ్రి దామ్లనాయక్ ఫిర్యాదు మేరకు మద్దూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకొని పోలీసులు 3 బృందాలుగా విడిపోయి రమేష్ నాయక్‌ను వెతకడం జరిగిందని సీఐ సైదులు మద్దూర్ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశంలో శనివారం రోజు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సైదులు మాట్లాడుతూ రమేష్ నాయక్ అనే వ్యక్తి మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో కంటి ఆసుపత్రిని నిర్వహిస్తున్నాడని ఇందులో భాగంగా స్నేహితుడైన రామచంద్రయ్యకు గత కొన్ని నెలల క్రితం రిజ్వాన్ అనే వ్యక్తి దగ్గర డబ్బులు ఇప్పించడం జరిగిందని దానికి రమేష్‌నాయక్ అనే తను సాక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. రామచంద్రయ్య 2025 మే 23న ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, రామచంద్రయ్యకు ఇచ్చిన డబ్బులకు సాక్ష్యంగా ఉన్న రమేష్‌నాయక్‌ను డబ్బులు ఇచ్చిన వ్యక్తి రిజ్వాన్ వాళ్ల సోదరులు తాజొద్దీన్ డబ్బులు రమేష్‌నాయక్‌ను ఇవ్వాలని కోరగా లేకుంటే తనే తీసుకున్నట్లు ప్రామిసరీ నోట్ రాసి ఇవ్వమని రమేష్‌నాయక్‌పైఒత్తిడి తీసుకువచ్చి డబ్బులు ఒప్పందం చేసుకున్నారని ఇందులో భాగంగా రమేష్‌నాయక్ కూడా డబ్బులు ఇవ్వకపోవడంతో రిజ్వాన్‌వాళ్ల సోదరులు తాజుద్దీన్ తీవ్ర ఒత్తిడి చేశారని దాని కారణంగానే తను 3 రోజులపాటు 17 పేజీలు ఆత్మహత్య చేసుకుంటానని రాసి తన సన్నిహిత స్నేహితులైన ఆరుగురికి పంపడం జరిగిందని వారు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా అంశంగా మారిందని సిఐ సూచించారు. చిన్నస్వామి అనే స్నేహితుడి ద్వారాతిరుపతి, శ్రీశైలం వెళ్తానని చెప్పి నారాయణపేట దాకా వదిలేయమని చెప్పగా చిన్నస్వామి యధావిధిగా అక్కడ వదిలేసి వెళ్లిపోయాడని రమేష్ నాయక్ మాత్రం హైదరాబాద్ వెళ్లి తన కావాల్సిన స్నేహితుల దగ్గర ఒక్కొక్క రోజు ఒక ప్రాంతంలో ఉండడం జరిగిందని ఇందులో భాగంగా మా పోలీసులు వారి తండ్రి ఫిర్యాదు మేరకు మూడు బృందాలుగా విడిపోయి పక్కా సమాచారంతో హైదరాబాద్ నుండి మహబూబ్‌నగర్ వస్తున్న రమేష్ నాయక్‌ను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఆందోళనకు కారణమైనవ్యక్తులపై చట్టరీత్య చర్యలు తీసుకోబడునని సిఐ సైదులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఎస్సై పురుషోత్తం, రామస్వామి, రాఘవేందర్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ పరుశురాం, పుల్చనాయక్, పరమానందం, రాఘవేందర్ రెడ్డి, నాగ మల్లయ్య, హనుమంతు పాల్గొన్నారు.

# సత్య సాయి ట్రస్ట్ సేవలు చిరస్మరణీయం

- ◆ విద్య, వైద్యంతో ఎంతో మంది జీవితాల్లో వెలుగులు
- ◆ ట్రస్ట్ ద్వారా తాగునీరు సరఫరా...
- ◆ ప్రపంచ వ్యాప్తంగా 150 దేశల్లో అధ్యాత్మిక, సేవాభావ సేవలు
- ◆ పుట్టపర్తి సత్యసాయి బాబా కేంద్ర సంస్థ ప్రధాన అధ్యక్షులు ఆర్ జే.రత్నాకర్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు




సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతోమంది అభాగ్యులకు నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రాణాలను కాపాడి కుటుంబంలో వెలుగు నింపిన ఘనత ట్రస్ట్ నిర్వాహకులకు దక్కిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో వర్షాలు లేక అల్లాడుతున్న సమయంలో తాగు సాగునీరు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న సమయంలో సహృదయంతో ప్రజలను కాపాడుకోవాలనే లక్ష్యంతో సత్య సాయి ట్రస్ట్ ద్వారా తాగినీటిని అందించి రాష్ట్ర ప్రజలకు దాహార్తిని తీర్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి మందిరంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సత్యసాయి బాబా విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు హజరైన ముఖ్య అతిథులను బారీ కార్ల కాన్వాయ్‌తో, బారీ పూలగజమాలతో కల్వకుర్తి సత్యసాయి బాబాసేవా సమితి ట్రస్టు సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. చివరి రోజు శనివారం విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పుట్టపర్తి సత్యసాయి బాబా కేంద్ర సంస్థ ప్రధాన అధ్యక్షులు ఆర్ జే.రత్నాకర్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహావిష్కరణలు గావించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలలనుకళాశాలలను ఏర్పాటుచేసి విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించి వారి జీవితాల్లో వెలుగులో నింపి విదేశాలలో విద్యను అభ్యసించేందుకు వెళ్లిన విద్యార్థులకు తోడ్పాటున అందించి వారి జీవితాలకు అర్థం తెలిసేలా విద్యార్థులను తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో పుట్టపర్తి సాయిబాబా విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సత్య సాయిని దైవంగాను కొలుస్తూ ప్రజలు తమ భక్తిని చాటుకోవడంతోపాటు సత్యసాయి ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ట్రస్ట్ ద్వారా బడుగు బలహీనవర్గాల ప్రజలతో పాటు ఇబ్బందులు ఉన్న కుటుంబాలను చేరదీసి ఆ కుటుంబాలకు తోడ్పాటున అందించి ఆసరుగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ట్రస్ట్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలో విద్య, వైద్యం ప్రత్యేక శ్రద్ధ కనబరిచి సహాయ సహకారాలు అందించాలని పుట్టపర్తి సత్యసాయి బాబా కేంద్ర సంస్థ ప్రధాన అధ్యక్షులు ఆర్ జే.రత్నాకర్‌ను ఎమ్మెల్యే కోరారు. కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి, ఆమనగల్లులో 50 పడకల ఆసుపత్రితో పాటు ప్రధానంగా పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. అంతకు ముందు పుట్టపర్తి సత్యసాయి బాబా కేంద్ర సంస్థ ప్రధాన అధ్యక్షులు ఆర్ జే.రత్నాకర్ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా సేవే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రపంచ వ్యాప్తంగా 150 దేశాల్లో అధ్యాత్మిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ఎంతో మందికి అండగా నిలుస్తామన్నారు.ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులను కలిసినప్పుడు ఉమ్మడి ఏపీలో కరువు సమయంలో మహబూబ్‌నగర్, మెదక్‌లో తీవ్ర నీటి వసతి ఏర్పడిందని, అట్టి నీటి కొరతను ట్రస్ట్ ద్వారా తీర్చిన విషయాన్ని సీఎం గుర్తు చేస్తూ ట్రస్ట్ చేస్తున్న సేవలను అభినందించారని తెలిపారు. ఏపీలో 34లక్షల మంది విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా రాగి జావా అందిస్తున్నామన్నారు. అనంతరం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హజరైన ప్రముఖులను ట్రస్ట్ సభ్యులు పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుబ్బ ఈశ్వరయ్య, గుబ్బ శంకరయ్య, గుబ్బ వెంకటేష్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీనాయకులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, సంజీవ్ కుమార్‌యాదవ్, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)



భోజనం గమనించిన కలెక్టర్ వసతి గృహ సంక్షేమ అధికారిణిని పై చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా బి.సి.సంక్షేమ శాఖ అధికారిణి ఆదేశించారు.మెనూ పాటించాలని,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించారు. కోస్గి భవాని ఇంటి నిర్మాణ పరిశీలించి ఆమె తో కలెక్టర్ మాట్లాడి ఇంటి నిర్మాణం ,ఎంత ఖర్చు అవుతుంది తదితర విషయాలు తెలుసుకున్నారు. గ్రామంలో చెరువు ను పరిశీలించారు.వర్షాలు వలన చెరువులు నిండి ప్రవహించే నీటి ప్రవాహం అధికారులు గమనించి అప్రమత్తంగా ఉంటూ ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రుద్రారం గ్రామంలో డ్రైన్ పరిశీలించారు. రెండు రోజుల క్రితం గ్రామంలో డ్రైన్ వర్షాల వలన నీరు ప్రవహించి ఇండ్లల్లో రావడం జరిగిన విషయం తెలిసిందే.గ్రామంలో చౌక ధరం దుకాణం ను తనిఖీ చేశారు.బియ్యం పంపిణీ పరిశీలించారు. చౌక ధర దుకాణం పరిశుభ్రంగా ఉంచాలని డీలర్ ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత : కేసు నమోదు

**ఖిల్లాగణపురం అక్టోబర్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సోలిపూర్ గ్రామ పరిధిలో పోలీసులు శనివారం తనిఖీ నిర్వహిస్తుండగా ఏపీ 22 వై 28 26 నంబర్ గల టాటా ఏస్ వాహనం సోలీపూర్ గ్రామంనుండి గణపురం వైపు వస్తున్నది గమనించిన పోలీసులు అనుమానం వచ్చి తనిఖీ చేయగా వాహనంలో మొత్తం 40 బస్తాల రేషన్‌బియ్యం ఉన్నట్లు గుర్తించారు. డ్రైవర్ను ప్రశ్నించగా వనపర్తి వద్ద తెలియని వ్యక్తుల నుండి రేషన్ బియ్యం కొనుగోలు చేసి తరలిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి విషయంలో అట్టి వ్యక్తులను మరియు రేషన్‌బియ్యం టాటా ఏస్ ఆటోను పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## విద్యా, సామాజిక సేవల అగ్రగణ్యుడికి అంతర్జాతీయ గౌరవం

◆ శెట్టి రమేశ్‌కు డాక్టరేట్ బిరుదు



**ఊట్కూర్, అక్టోబరు11 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల కేంద్రానికి చెందిన నివృత్తి ప్రధానోపాధ్యాయులు శెట్టి రమేశ్ ఇటీవల విద్యా, సామాజిక సేవల రంగంలో విశేష కృషికి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ, పుదుచ్చేరి నుండి డాక్టరేట్ బిరుదును అందుకున్నారు.అమెరికా ఫెడరల్ ప్రభుత్వ డెలావేర్ రాష్ట్రం ఆధ్వర్యంలో స్థాపించబడిన, భారత ప్రభుత్వ నీతీ ఆయోగ్‌లోనూ నమోదు చేసిన ఈయూనివర్సిటీ స్వతంత్ర, అంతర్జాతీయ ఆన్‌లైన్ విశ్వవిద్యాలయం. శెట్టి రమేశ్ విద్యా అభివృద్ధి,యువతలో విలు వల బోధన, సామాజిక సేవా కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో నిరంతరం సేవలందిస్తూ గుర్తింపు పొందారు. ఆయన కృషిని గమనించి, యూనివర్సిటీ ఈ డాక్టరేట్ బిరుదుతో సత్కరించారు.

## మద్దూరు పట్టణంలో ఆర్ఎస్ఎస్ పథ సంచలన్



ఆర్ఎస్ఎస్ పథ సంచలన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**మద్దూరు, అక్టోబరు11 ప్రభాతవార్త:** మద్దూరు పట్టణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పద్ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్దూరు పట్టణ కేంద్రంలో పాతబస్టాండ్ నుండి భారీ ఎత్తున ప్రారంభమైన సంచలన్ యాత్ర రహదారి మీదుగా పురవీధుల గుండా ఈ యాత్ర స్వయంసేవకు సభ్యులు ఏకరూప దుస్తులతో చేతుల దండ చేపట్టి నిర్వహించి అందర్నీ ఆకట్టుకుంది. పాఠశాలల్లో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రముఖ్ శ్రీధర్ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం మనమంతా ఏకమై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ రెడ్డి, కళప్ప,రఘు చారి, ప్రశాంత్, నరసింహులు సార్, హన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన దీక్ష చేపట్టిన కాలనీవాసులు


## మా కాలనీని పట్టించుకోరా..?

- సమస్యలకే కేరాఫ్ న్యూమోతినగర్
- పేరుకే న్యూ.. కనీసం అంబులెన్స్, ఆటోలు కూడా వెళ్లలేని దుస్థితి
- శాశ్వత రోడ్డు పరిష్కారం కోసం దీక్ష చేపట్టిన కాలనీవాసులు

**మహబూబ్‌నగర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని న్యూమోతినగర్ సమస్యలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నది.కొన్ని సంవత్సరాల నుంచిన్యూ మోతినగర్ రహదారి లేక వర్షాకాలం వస్తే చాలా కాలనీవాసులకు పట్టణానికి చేరుకోలేని పరిస్థితి నెలకొంటున్నది. వర్షం వచ్చిందంటే చాలు రైల్వే అండర్‌పాస్‌లో వరద నీరు చేరుకొని రెండు మూడు రోజులైనా దారిలేకుండా వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని చెబుతున్నారు. ఏదైనా ఆపద ఉందంటే కనీసం అంబులెన్స్ కూడా రాని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంబులెన్, హాస్పటల్ కు స్కూల్ పిల్లలకు కూడా పోయే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఏటా వర్షపు నీరు వచ్చినప్పుడు చాలామంది నాయకులు వచ్చి చూసి వెళ్తున్నారు తప్పా సమస్యకు పరిష్కారం చూపడం లేదని చెబుతున్నారు. ఇప్పటికీ పలుమార్లు రైల్వే డిఆర్ఎం, జిఎం, ఏజీఎంకు ప్రతి ఒక్కరికి విన్నతి పత్రాలు చాలాసార్లు అందించిన ఎలాంటి ఫలితం దక్కలేదని ఆవేదన చెందుతున్నారు. సుమారు 2000కుటుంబాలు న్యూ మోతినగర్‌లో నివసిస్తుంటారని, వీళ్ల ప్రతి సంవత్సరం నాలుగు నెలలు ఇబ్బందులు పడాల్సిందేనని చెబుతున్నారు. ఇక చేసేదేమి లేక అధికారులు కన్నెత్తి చూడక, నాయకులు పట్టించుకోక పోవడంతో శనివారం నిరసన దీక్షలు చేపట్టారు. అధికారులు స్పందించే వరకు,ప్రజాప్రతినిధులు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు దీక్ష విరమించేది లేదని భీష్మించి కూర్చున్నారు. శాశ్వత రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**సహాయక చర్యలు శూన్యం:**

**ఏ నరేశ్, కాలనీవాసి**



మున్సిపల్ కమిషనర్ గారు మీ నోటీస్‌కు వచ్చిందో లేదో మాకు తెలియదు సార్ ప్రధాన రహదారి చెరువును తలపించేలా మా రహదారి గత రాత్రి చాలా ఇళ్లలకు నీరు చేరడం జరిగింది. స్కూలుకు వెళ్లే పిల్లలు, హాస్పిటల్ వెళ్లేవారు బతుకు జీవుడా అంటూ కూలి పని చేసుకునే పేదలు మూడు నాలుగు కిలోమీటర్లు తిరిగి వారి గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వస్తుంది. ఇకనైనా పట్టించుకోరా.



రైల్వే అండర్‌పాస్‌లో నిలిచిన వర్షపు నీరు